# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి: 19 సంచిక : 50 బుధవారం 22, అక్టోబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com


# బీఆర్ఎస్‌లో జూబ్లీహిల్స్ టెన్షన్

**గెలిస్తే కేడర్లో నమ్మకాన్ని పెంచవచ్చన్న ఆలోచన**

**ఇది అభ్యర్థులు కాదు, పార్టీల మధ్య యుద్ధమని ప్రకటన**

**కాంగ్రెస్ హామీల్ని నెరవేర్చలేదని ప్రచారం చేసే ప్లాన్**

**నియోజకవర్గంలో ఇంటింటా బాకీ కార్డుల పంపిణీ?**




**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ మీద వత్తిడి పెంచుతోందా? సిట్టింగ్ సీటు కాబట్టి ఎంతో కొంత సహజమే అయినా... ప్రస్తుతం అంతకు మించి అన్నట్టుగా వాతావరణం ఉందా? ఎందుకు కారు పార్టీ అంత ప్రెజర్‌లో ఉంది? తిరిగి పాగా వేసేందుకు ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్తోంది? ఈ ఒక్క సీటును మళ్లీ గెల్చుకుంటే బీఆర్ఎస్‌కు వచ్చే అడ్వాంటేజ్ ఏంటి? లేదంటే జరిగే నష్టమేంటటి? తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలకు జూబ్లీహిల్స్ ఫీవర్ పట్టుకుంది. ఇక్కడ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలగా అధికార ప్రతిపక్ష పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఈ విషయంలో అందరికంటే ఎక్కువగా బీఆర్ఎస్ టెన్షన్‌లో ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఇది ఆ పార్టీ సిట్టింగ్ సీటు కావడం, ఇక్కడ గెలిస్తే... కేడర్‌లో స్థైర్యాన్ని పెంచడం లాంటి రకరకాల ఈక్వేషన్స్ ఉన్నాయట గులాబీ పార్టీకి. నోటిఫికేషన్ ..మిగతా 2లో

# పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా

**గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ సభ**

**అమరుల కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయిస్తాం**

**డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేందుకు మరిన్ని చర్యలు**

**అడవుల్లో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి**

**మావోయిస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిస్తున్న త్యాగం, సేవలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. గోషామహల్ పోలీసు గ్రౌండ్స్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సీఎం ప్రధాన అతిథిగా హాజరై, విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి, తొలి ప్రతిని డీజీపీ శివధర్‌రెడ్డికు అందజేశారు. పోలీసు అమరవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి, పోలీసు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఏటా ఈ రోజు పోలీసు అమరవీరులను స్మరించుకుంటున్నాం.. పోలీసు అంటే సమాజానికి నమ్మకం, భరోసా. ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీరుల త్యాగం చిరస్మరణీయమై ఉంటుంది అని అన్నారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఇటీవల విధి నిర్వహణలో మరణించిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలా సాయం అందిస్తామని తెలిపారు. "అమరుల కుటుంబాలకు గౌరవప్రదమైన జీవితం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి అమరవీర కుటుంబానికి ..మిగతా 2లో



## ప్రమోద్ కుటుంబానికి డీజీపీ పరామర్శ

**ఆర్థిక సహాయం, ఇంటి స్థలం డాక్యుమెంట్స్ అందజేత**

**గాయపడ్డ ఆసీఫ్‌కు రివార్డు, కుటుంబానికి ఉద్యోగం హామీ**

**రియాజ్ ఎన్‌కౌంటర్ విచారణ, మావోయిస్టుల పునరావాస పిలుపు**

02


02

## జూబ్లీహిల్స్‌లో మద్దతు ఇవ్వండి

**టీజేఎస్‌కు టీపీసీసీ చీఫ్ లేఖ**

**ఎంఐఎం, సీపీఐ, సీపీఎంల సపోర్ట్‌పై వివరణ**

**బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార రక్షణ సమితి అంటూ విమర్శ**

## ఐదేళ్ల కనిష్ఠానికి గాలి నాణ్యత.. ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం

**24 గంటల్లోనే పెరిగిన సగటు పీఎం2.5 సాంద్రత**

**156.6 మైక్రోగ్రాముల నుంచి 488కి పెరిగిన పీఎం2.5 సాంద్రత**

**కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు**


02

## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయి**

**ఒకరిపై కోపంతో మరొకరికి ఓటు వేస్తే మళ్లీ మోసపోతారు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ..మిగతా 2లో

# పార్టీ మారిన ఎమ్మెల్యేల సిగ్గు లేదు

**కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాపై కేటీఆర్ విమర్శలు**

**బస్తీ దవాఖానల్లో సమస్యలు, సిబ్బంది జీతాల డిమాండ్**

**కేసీఆర్ ఆలోచనలో 450 బస్తీ దవాఖానాలు, ఉచిత వైద్య పరీక్షలు**



**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

బస్తీ దవాఖానను మంగళవారం సందర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరును చేర్చిన అంశాన్ని తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "దానం నాగేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నారని ఎవరు చెప్పారు? ఏ పార్టీకి చెందుతారో చెప్పే ధైర్యం లేకుండా ఎందుకు ఇలా చేస్తున్నారు? పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సిగ్గు లేదు. స్పీకర్ వద్ద అబద్ధాలు చెబుతూ, పార్టీ మారలేదని ప్రజలను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా నీతి ఉందా?" అని ప్రశ్నించారు. కేటీఆర్ ప్రజారోగ్యంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని కూడా విమర్శించారు. "విజయోత్సవాలకెక్కడానికి ముందు, ప్రజల ప్రాణాలను కాపాడటం ముఖ్యమంత్రి పని. మున్సిపల్ మంత్రి లేకపోవడంతో ..మిగతా 2లో

# ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి

**కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తి**

**సిబ్బందికి 6 నెలల నుంచి జీతం లేదు**

**ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పని చేయడం లేదు**

**మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు**


02

## పోలీసు అంటే సమాజానికి
# నమ్మకం, భరోసా

**మొదటిపేజీ తరువాయి**

ఇంటి స్థలం కేటాయిస్తాం. పిల్లల విద్య, ఉద్యోగావకాశాల విషయంలో ప్రత్యేక సహాయం అందిస్తాం," అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడటంలో తెలంగాణ పోలీసులు దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్నారని సీఎం చెప్పారు. "అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు 'ఈగల్' పేరుతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. ఈ బృందాలు డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి," అని తెలిపారు. మావోయిస్టు సమస్యపై మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి, "ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిని స్వాగతిస్తున్నాం. ఇంకా అడవుల్లో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని, ప్రభుత్వ పునరావాస కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరుతున్నా," అని పిలుపునిచ్చారు.



## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే
# పెద్దమ్మ గుడి కట్టిస్తాం

**మొదటిపేజీ తరువాయి**



సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల సిగ్గు లేదు

**మొదటిపేజీ తరువాయి**



హైదరాబాద్ అనాధగా మారింది. నగరం చెత్తతో నిండిపోయింది" అని అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచకపోవడం తగదు అని కేటీఆర్ డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో బస్తీ దవాఖానల్లో సరైన వసతులు లేవు. అవసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. టిమ్స్ ఆసుపత్రుల ముందు వెయ్యి మందితో ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నాం" అని హెచ్చరించారు. కేసీఆర్ ఆలోచనతో కరోనా సమయంలో కూడా ప్రజలకు వైద్యం అందించడానికి ఏర్పాట్లు జరుగుతాయని గుర్తుచేశారు. పేదల కోసం 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసినట్లు, ఉచిత వైద్య పరీక్షలు చేయడానికి టీ డయాగ్నొస్టిక్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## పోలీసు అమరవీరులకు
## నివాళులర్పించిన తూప్రాన్ డీఎస్పీ

**మెదక్ జిల్లా అక్టోబర్ 21(ప్రజాస్వరం):**



మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో నర్సాపూర్ చౌరస్తాలో ప్రతిష్టించిన కీర్తిశేషులు డి.ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహానికి తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాజిక సమన్వయ సాధనలో అమరులైన పోలీసులు తమ కుటుంబాలను లెక్క చేయకుండా తమ బాధ్యతలను నిర్విఘ్నంగా కొనసాగించారని అందులో భాగంగా సమాజ శ్రేయస్సు కోసం ఆనాటి నక్సలిజం నిర్మూలన కోసం తమ ప్రాణాలను బలి ఇచ్చిన ఘనులలో కీ.శే.తూప్రాన్ డీఎస్పీ బాలసుబ్రమణ్యం చరిత్రలో నిలిపోయారని వారి అడుగుజాడల్లో పోలీసు శాఖ తమ బాధ్యతలను నిర్వర్తిస్తోందని నొక్కి వక్కాణించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్ అలాగే తూప్రాన్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు శివానందం, యాదగిరి, జ్యోతి సుభాష్ గౌడ్, మహేందర్ రెడ్డి అలాగే పోలీసు సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో జూబ్లీహిల్స్ టెన్షన్

**మొదటిపేజీ తరువాయి**

రాకముందే అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్... ప్రచారంలో కూడా దూకుడు ప్రదర్శించాలనుకుంటోందట. అందుకే... ఈసారి అభ్యర్థిని చూసి కాకుండా పార్టీని చూడాలంటున్నారట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అభ్యర్థుల మధ్య పోటీ కాదని, ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య జరుగుతున్న యుద్ధమని భావిస్తున్నారట గులాబీ పెద్దలు. ఇక్కడ ప్రధానంగా ఓ అస్త్రాన్ని వాడుతోంది బీఆర్ఎస్. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్ని నెరవేర్చలేదంటూ ఆ పాయింట్‌నే హైలైట్ చేయాలనుకుంటోందట.

ఆరు గ్యారంటీలను అమలు చేయలేదు, హామీల పేరుతో తెలంగాణ ప్రజలకు బకాయి పడింది అంటూ బాకీ కార్డులను రిలీజ్ చేసి... వాటిని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇంటింటికి పంపిణీ చేస్తోంది. ఇలా ప్రచారం చేస్తున్న సమయంలో ఓటర్లకు మరో కీలకమైన అంశాన్ని చెబుతోంది కారు పార్టీ. ఈ బైపోల్‌లో గనుక కాంగ్రెస్ గెలిస్తే గతంలో ఆ పార్టీ ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చదని, అందుకే అధికార పక్షాన్ని ఓడించి బాధ్యతను గుర్తు చేయాలంటూ ఓటర్లకు పిలుపునిస్తోంది. ఇక్కడ ఓడించి కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లో పెడితేనే... ప్రభుత్వ పెద్దలు కూడా బాధ్యతగా, భయంతో ఉండి పనులు చేస్తారన్నది బీఆర్ఎస్ వాదన అట. ఒక రకంగా ఈ వాదనతో గులాబీ పార్టీ ఓటర్స్‌ని భయపెడుతోందన్నది కొందరి మాట. ఓవైపు పైకి ఎంత చెబుతున్నా...లోలోపల బీఆర్ఎస్ కూడా తీవ్రమైన వత్తిడిలో ఉందట.

అధికార పార్టీకి సహజంగా ఉండే అడ్వాంటేజ్‌తో ఒకవేళ కాంగ్రెస్ పార్టీ తమ సిట్టింగ్ సీటును గెల్చుకుంటే పరిస్థితి ఏంటన్న చర్చ జరుగుతోందట గులాబీ వర్గాల్లో. తాము అనుకుంటున్న రేంజ్‌లో ప్రభుత్వ వ్యతిరేకత లేదన్న సంగతి స్పష్టం అవుతుందన్న భయం కూడా ఉందట గులాబీ వర్గాల్లో. అందుకే తమ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా గెలుచుకుని, కాంగ్రెస్ పార్టీ మీద వ్యతిరేకత ఉందని నిరూపించుకోవడానికి ఇదే మంచి అవకాశం అనుకుంటున్నారట గులాబీ పెద్దలు. అందుకే... ఇది అభ్యర్థుల మధ్య కాదు, రెండు ప్రధాన పార్టీల మధ్య జరుగుతున్న పోరు అని చెబుతూ అందుకు




తగ్గట్టుగా స్కెచ్ వేస్తున్నట్టు సమాచారం. గత ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనన్న కాంగ్రెస్ విమర్శలు తమకు నష్టం చేశాయని భావిస్తోంది గులాబీ పార్టీ. అసెంబ్లీతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఈ దెబ్బ గట్టిగానే పడిందని, అందుకే ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేకపోయామన్నది బీఆర్ఎస్ అధిష్టానం భావన అట. అందుకే ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత మీదనే ఎన్నికలు జరుగుతున్నాయని భావిస్తున్న గులాబీ పెద్దలు..... తమని, బీజేపీని ఒక గాటన కట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదు అంటున్నారు. ఓవరాల్‌గా రెండేళ్ళలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదన్న విషయాన్ని గట్టిగా పబ్లిక్‌లోకి తీసుకుపోవడం ద్వారా పైచేయి సాధించవచ్చన్నది బీఆర్ఎస్ ప్లాన్. కాంగ్రెస్ ప్రభుత్వం మీదున్న వ్యతిరేకత, మాగంటి గోపీనాథ్ కుటుంబం మీద సానుభూతి తమకు కలిసి వచ్చే అంశాలుగా చెబుతోంది గులాబీ దళం.

## కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి డీజీపీ పరామర్శ

- **ఆర్థిక సహాయం, ఇంటి స్థలం డాక్యుమెంట్స్ అందజేత**
- **గాయపడ్డ ఆసీఫ్‌కు రివార్డు, కుటుంబానికి ఉద్యోగం హామీ**
- **రియాజ్ ఎన్‌కౌంటర్ విచారణ, మావోయిస్టుల పునరావాస పిలుపు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

రౌడీ షీటర్ రియాజ్ చేతిలో మృతి చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని డీజీపీ శివధర్ రెడ్డి, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయి చైతన్య పరామర్శించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ప్రమోద్ భార్యకు ఆర్థిక సహాయం చెక్కుతో పాటు 300 గజాల ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్ డీజీపీ అందజేశారు. ప్రమోద్ భార్య మాట్లాడుతూ.. "డీజీపీ సార్ మా కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఎలాంటి కష్టం వచ్చినా ప్రభుత్వం మాకు తోడుగా ఉంటుందని నమ్మకం కలిగింది. నా భర్త లేని లోటు ఎప్పుడూ తీర్చలేరు, కానీ మా కుటుంబానికి జరిగిన విధమైన బాధలు మరే ఇతర కుటుంబానికి జరగకుండా పోలీసులు పనిలో వెళ్తున్నప్పుడు సరిపడిన ఆయుధాలు కల్పించాలి" అని పేర్కొన్నారు. అనంతరం.. డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో వివరించగా.. రియాజ్‌ను పట్టుకునే సమయంలో పోలీసులకు సహకరించి గాయపడ్డ ఆసీఫ్‌కు రూ.50,000 రివార్డు అందించారని తెలిపారు. అలాగే, కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటిరూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేసి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణకు ఆదేశాలు ఇవ్వబడినట్లు, డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ కొనసాగుతున్నట్లు డీజీపీ తెలిపారు. డీజీపీ శివధర్ రెడ్డి, తెలంగాణలో ప్రస్తుతం 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారందరూ జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని పిలుపునిచ్చారు.



# జూబ్లీహిల్స్‌లో మద్దతు ఇవ్వండి

- **టీజేఎస్‌కు టీపీసీసీ చీఫ్ లేఖ**
- **ఎంఐఎం, సీపీఐ, సీపీఎంల సపోర్ట్‌పై వివరణ**
- **ఏఐసీసీపై కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్**
- **బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార రక్షణ సమితి అంటూ విమర్శ**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లేఖ రాశారు. ఇప్పటికే ఎంఐఎం, సీపీఎం, సీపీఐ పార్టీలు సపోర్ట్ చేశాయని వెల్లడించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి దోహదపడాలని కోరారు. ప్రజా పాలనలో అన్ని వర్గాలు క్షేమంగా, సంతోషంగా ఉన్నాయని వివరించారు. అందుకే మద్దతు ఇవ్వాలని కోరారు. ఇక, ఏఐసీసీపై కేటీఆర్ చేసిన ఆరోపణలపై మహేశ్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చేసిన 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ 'వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన ముందుగా తమ కుటుంబ అవినీతి చరిత్రను ఆకళింపు చేసిన తర్వాతనే నీతులు చెప్పాలని నొక్కి చెప్పారు. కేటీఆర్ అవినీతి గురించి మాట్లాడడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టే అవుతుందని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబానికి అవినీతికి అవినాభావ సంబంధం ఉన్నదని అన్నారు. దేశంలోనే అత్యంత ఖరీదైన, అవినీతి ప్రాజెక్టుగా నిలిచిన కాళేశ్వరం నుంచి ఫార్ములా రేస్, మద్యం, భూ స్కాముల వరకు ప్రతి అవినీతి దోపిడీ వెనుక కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉన్నదని తీవ్రంగా విమర్శించారు. కేటీఆర్ సోదరి కవిత స్వయంగా గతంలో కేసీఆర్ పద్ద కష్టాల గురించి వివరించారని గుర్తు చేశారు. వేల కోట్లకు ఎలా ఎదిగారు అంటూ ప్రశ్నించారు. అలాంటి మీరు దళిత నాయకుడు నడిపిస్తున్న పార్టీని విమర్శించడం సిగ్గుచేటని కేటీఆర్‌పై మండిపడ్డారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార రక్షణ సమితి అంటూ మహేశ్ గౌడ్ విమర్శించారు.

# ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి

- **కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తి**
- **సిబ్బందికి 6 నెలల నుంచి జీతం లేదు**
- **ఎంప్లాయిస్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పని చేయడం లేదు**
- **మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు**

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**


కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ధ్వజమెత్తారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను మంగళవారం పరిశీలించారు. రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, బస్తీలో ఉండే ప్రజలకు సుస్తి చేస్తే నయం చేసేలా కేసీఆర్ బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ ఏర్పాటు చేస్తే హైదరాబాద్‌లో 350 ప్రారంభించినట్టు చెప్పారు. తమ పాలనలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళమని, 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్లకే రిపోర్టులు పంపించే వాళ్లమని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తి పట్టిందని ఎద్దేవా చేశారు. సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారని ప్రశ్నించారు. చెప్పడమేమో ఒకటో తారీఖు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని అన్నారు. అన్ని రకాల పరీక్షలు జరగడం లేదని ఆరోపించారు. బస్తీ దవాఖానలో మందులు సరఫరా చేసే తెలివి ప్రభుత్వానికి లేదన్నారు. సిబ్బందికి జీతాలు వస్తున్నాయా లేదా అనే రివ్యూ చేసే తెలివి లేదా అని నిలదీశారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్లా సంపాదిద్దామా అని కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తున్నారని మండిపడ్డారు. వైన్ షాపుల టెండర్లకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పని చేయడం లేదని ఆరోపించారు. నగరానికి నాలుగు దిక్కుల్లో నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణం ప్రారంభిస్తే రెండేళ్ల నుంచి పనులు జరగడం లేదని ఆరోపించారు. బస్తీ దవాఖానలో డాక్టర్లకు, సిబ్బందికి వెంటనే జీతాలను విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు, హైదరాబాద్ ప్రజలు అన్నీ గమనించాలని కోరారు.



## ఐదేళ్ల కనిష్ఠానికి గాలి నాణ్యత..
## ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం

- **24 గంటల్లోనే పెరిగిన సగటు పీఎం2.5 సాంద్రత**
- **156.6 మైక్రోగ్రాముల నుంచి 488కి పెరిగిన పీఎం2.5 సాంద్రత**
- **కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు**

**నేషనల్ బ్యూరో అక్టోబర్ 21(ప్రజాస్వరం):**



దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత ప్రమాదకరంగా క్షీణించింది. కాలుష్య కారక సూక్ష్మ ధూళికణాల స్థాయిలు (పీఎం 2.5) గత ఐదేళ్లలో గరిష్ఠ స్థాయికి చేరినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విశ్లేషణలో తేలింది. దీపావళి పండుగ అనంతరం 24 గంటల్లో సగటు పీఎం 2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు పెరిగింది. అంతకు ముందు ఇది 156.6 మైక్రోగ్రాములుగా నమోదైంది. 2021 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది దీపావళికి ముందు, ఆ తర్వాత సగటు పీఎం2.5 స్థాయిలు పెరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. 2021లో 163.1 నుంచి 454.5కి, 2022లో 129.3 నుంచి 168కి, 2023లో 92.9 నుంచి 319.7కి, 2024లో 204 నుంచి 220కి పెరిగినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించడానికి అనేక కారణాలు ఉన్నాయని 'క్లైమేట్ ట్రెండ్స్' అధ్యయనం పేర్కొంది. టపాసులు కాల్చడం ద్వారా వెలువడిన ఉద్గారాలు, గాలుల వేగం తగ్గడం వంటి అంశాలు వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలని తెలిపింది.

## దీపావళి పండుగ రోజున లక్ష్మీ పూజను నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సంగారెడ్డి జిల్లా,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**

సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన అనుచరగళంతో కలిసి పురోహితులు జంగం మహేష్ స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.మన రాష్ట్ర దీపావళి అనగా చెడుపై మంచిని సాధించినందుకుగాను, శ్రీకృష్ణుడు నరకాసురున్ని వదించి ప్రజలను కష్టాలనుండి ముక్తి కలిగించి ఆనందాన్ని కలిగించిన వేళ ఈ దీపావళి పండుగను జరుపుకుంటామని, మనుషుల స్వభావాలు దీపాలాంటివే అని, కొందరు వెలగని దీపాలు తమో గుణానికి ప్రతీకలు! అంతరంగం నిండా అజ్ఞానమే. కొందరు గుడ్డి దీపాలు, రజోగుణ స్వరూపాలు అని ప్రజలకు తెలియ పరిచారు. ఈ దీపావళి పండుగ ప్రజలకు సుఖసంతోషాలను, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను కలుగజేయాలని ఆ లక్ష్మీ దేవతను ప్రార్థించడం జరిగిందన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాలెల్మ రాము, రాగం అనిల్,శ్రీశైలం,బండి రాజు, మనోజ్,పరమేష్,అఖిల్,సోమ శంకర్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.



## విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యదర్శిగా బొట్ట సింహాచలం (శివ) ని మరియు జిల్లా బిసి విభాగం ప్రధాన కార్యదర్శిగా వేములవలస అప్పారావు నియమాకం

**విశాఖపట్నం,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశిస్సులతో,పార్టీ జిల్లా బిసి విభాగం కార్యదర్శిగా బొట్ట సింహాచలం (శివ) ని మరియు జిల్లా బిసి విభాగం ప్రధాన కార్యదర్శిగా వేములవలస అప్పారావు ని నియమించడం జరిగినది. వారు ఈరోజు సీతమ్మధార తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో,సమన్వయకర్త గౌరవ మొల్లి అప్పారావు ని గౌరవ పూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది.వారు మాట్లాడుతూ మీరు మాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎక్కడ వమ్ము చేయకుండా,అందరినీ కలుపుకుని పనిచేసి,పార్టీ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తామని తెలియజేయడం జరిగినది. గౌరవ మొల్లి అప్పారావు వారిరువురికి శాలువాతో సత్కరించి అభినందించడం జరిగినది. ఈయొక్క అభినందన కార్యక్రమంలో ఇసుకతోట యాదవ సంఘం అధ్యక్షుడు ఒమ్మి శ్రీనివాస్,కార్యదర్శి ఒమ్మి గోపి కృష్ణ(నాయుడు),గొలగాని అప్పారావు ,డొక్కర అప్పారావు,డొక్కర అప్పలరాజు,కాకర రాము,ప్రసాదుల అప్పారావు ,మన్యాల రాంబాబు,పల్లా కనకరాజు ,పైలా ఈశ్వరరావు ,ప్రసాదుల వినోద్ పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నిక పోటీల్లో ఇద్దరు పిల్లలు నిబంధన తొలగింపు పై హర్షణీయం

- **చేగూరి మల్లేశం**

**వలిగొండ,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి ప్రదాత చేగురిమల్లేశం మాట్లాడుతూ ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఉన్న నిబంధనను ఎత్తివేస్తున్నట్టు మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిబంధన ఎత్తివేశారు. జనాభా పెరుగుదలకు ఆంధ్రప్రదేశ్లో ఏ విధంగా ప్రోత్సహిస్తున్నారో తెలంగాణలో కూడా నిర్ణయం తీసుకున్నందుకు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**వలిగొండ,అక్టోబర్ 21(ప్రజాస్వరం)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వలిగొండ మండల తహసిల్దార్ దశరథ,ఆసుపత్రి సిబ్బంది శ్రీరాములు తేజస్విని,ఊదరి లక్ష్మి, పద్మ ఉన్నారు



# తేమ పేరిట కోత విధిస్తే సహించం

- **పత్తి కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ**
- **మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో రాహుల్‌తో కలిసి పోరాటం**
- **గోల్ తండాలో సీసీఐ సెంటర్ ప్రారంభోత్సవంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి**

**ఖమ్మం,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**

తిరుమలాయపాలెం మండల కేంద్రము లో భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. తేమ శాతం పేరుతో గానీ, తరుగు పేరిట గానీ రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టి మద్దతు ధరలో కోత విధిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులను, మిల్లు యజమానులను హెచ్చరించారు.

తిరుమలాయపాలెం మండలం గోల్ తండా గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో పాలేరు నియోజకవర్గంలో ప్రారంభమైన మొట్టమొదటి సీసీఐ కేంద్రం ఇదేనని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. మద్దతు ధర పెంపుపై పార్లమెంటులో పోరాటం

ప్రస్తుత సీజన్‌లో అతి భారీ వర్షాల కారణంగా దిగుబడి తగ్గిపోయి రైతులు నష్టపోయారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం ప్రకటించిన ప్రస్తుత మద్దతు ధర రైతులకు ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదని ఉద్ఘాటించారు. అందుకే, పత్తి ధరను పెంచాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై రాబోయే పార్లమెంటు సెషన్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ, పత్తికి మద్దతు ధర పెంపుపై తప్పకుండా చర్చను లేవదీసి, రైతులకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అన్యాయం జరిగితే కఠిన చర్యలే రైతులు తమ పత్తిని ఎలాంటి ఆందోళన లేకుండా అమ్ముకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి వివరించారు. ప్రతి సీసీఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను, ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతుల ఇబ్బందులను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. రైతులకు అన్యాయం చేయాలని చూసే వారిపై ఈ కమిటీ తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్దకే వెళ్లి తేమ శాతాన్ని పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంటి వద్దే ఆన్ లైన్‌లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు,జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్,ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు,ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ,డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్,ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## మండల వ్యాప్తంగా ఘనంగా దీపావళి వేడుకలు

- **నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

**చిగురుమామిడి,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల వ్యాప్తంగా దీపావళి వేడుకలను,సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి దీపాలు వెలిగించి,ఇండ్లకు రంగురంగుల విద్యుత్ బల్బులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.టపాసులు పేల్చుతూ ప్రజలు,చిన్నారులు సందడి చేసి స్వీట్ల ను పంపిణీ చేశారు.గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రజలను కలిసి వారితో ముచ్చటించి వారికిదీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాపాలన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లో ఆనందం,శాంతిని ప్రకాశింపచేయాలని ,లక్ష్మీదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈనెల 22న బుధవారం దీపావళి పండుగను పురస్కరించుకొని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కరీంనగర్ జిల్లాలో ఈ నెల 23న టిఆర్పీ ముఖ్యనాయకుల సమావేశం

- **ముఖ్య అతిథిగా హాజరుకానున్న స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజిని కుమార్.**
- **జిల్లాలు మరియు నియోజకవర్గాల కన్వీనర్ల నియామకం.**
- **ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశావహులు పాల్గొనాలని రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా పిలుపు.**

**కరీంనగర్,అక్టోబర్ 21 (ప్రజాస్వరం):**




ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం చేయడానికి మరియు సంస్థాగత నిర్మాణం చేపట్టడానికి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకులతో ఈ నెల 23న కరీంనగర్ IB గార్డెన్ కశ్మీర్ గడ్డ లో ఈ సమావేశం ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 2గంటల వరకు అత్యవసర సమావేశం కొనసాగుతుందని, టిఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఒక ప్రకటనలో తెలిపాడు. తను మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 23న జరగబోయే సమావేశానికి ముఖ్య అతిథిగా టిఆర్పీ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మాదం రజినీ కుమార్ హాజరైతాడ ని తెలిపాడు. ఆ రోజే వారి ఆధ్వర్యంలో జిల్లా మరియు నియోజకవర్గ ఇన్చార్జిల నియామకం ప్రధాన ఎజెండాగా ఉంటుందని పార్టీని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడానికి వీలుగా అర్హులైన వారికి, పార్టీ కోసం కష్టపడే యువతను మరియు పార్టీ నాయకులను గుర్తించి వారికి కీలక బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, యువ నాయకులు, ఆశావాహులు అందరూ ఈ సమావేశానికి హాజరై పార్టీలో మీరు కోరుకున్న స్థానాన్ని మీ అభిప్రాయ రూపంలో తెలియజేయాలని, విధి విధానాలు పార్టీలో పని తనం జన బలం చూసి పార్టీ కొరకు కష్టపడే వారికి, పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేసే వారిని చూసి వారికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రజిని కుమార్ పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తానని తెలియజేసాడు.

## ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# మెగా హెల్త్ క్యాంప్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**




శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోన ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రేవంత్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి స్థానికుల నుండి మంచి స్పందన లభించింది. వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు, వైద్య సిబ్బంది పాల్గొని ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా షుగర్, బీపీ, కంటి, దంత, కిడ్నీ, స్త్రీ రోగాల వైద్యుల ద్వారా పరీక్షలు చేపట్టగా, వందలాది మంది లబ్ధిపొందారు. వృద్ధులు, మహిళలు, యువత అధికంగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. రోగుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన మందులు, వైద్య సూచనలు అందించారు. రేవంత్ ముదిరాజ్ జన్మదినానుకా శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, సామాజిక సేవకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు క్యాంప్‌కు హాజరయ్యారు. రేవంత్ ముదిరాజ్ సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ప్రజల కోసం ఆరోగ్య శిబిరాలు, విద్యా సహాయాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల్లో ఆయన ముందుండి సేవచేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రేవంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, సమాజ సేవే తనకు ప్రాధాన్యమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అవసరమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. క్యాంప్ విజయవంతం చేయడంలో ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు, యువత, వైద్య సిబ్బంది చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానికులు రేవంత్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఇలా ప్రజలతో కలిసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి ఎంపీడీవో జలంధర్ రెడ్డి

**వలిగొండ,అక్టోబర్ 21(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఎంపీడీవో వలిగొండ జలంధర్ రెడ్డి గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ సూరారం మధు వలిగొండ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పర్యవేక్షించటం జరిగింది, పనులు త్వరగా పూర్తి చేయాలని అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉండాలని ఎం పీ డీ ఓ జలంధర్ రెడ్డి సూచించారు. త్వరగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయవలసిందిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచనలు తెలియజేశారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- **బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు దేవుడి లావణ్య నరసింహారెడ్డి**

**దౌల్తాబాద్, అక్టోబర్ 21 ప్రజా స్వరం :**

దౌల్తాబాద్ మండల పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులైన సున్నం మంజుల (లింగరాజుపల్లి)కు 13,500మద్దెల సంతోష (ఉప్పరపల్లి)కు 60,000, చామంతి శ్రీలేఖ (సూరంపల్లి)కు 9,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ నిధులు బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించడమే కాక, ప్రభుత్వ సహాయాన్ని ప్రజలకు చేరవేసే ప్రయత్నంలో భాగమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కనక రాజు, మండల ఉపాధ్యక్షులు మీర్గం రమేష్, తొడంగి కరుణాకర్, శక్తికేంద్ర ఇన్చార్జి ఏలూరి నర్సింలు, మండల కోశాధికారి డాక్టర్ కిషన్, బూత్ అధ్యక్షులు వెంకటేష్, కార్యకర్తలు ఏసు, రామచంద్రం, శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లావణ్య నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వం యొక్క మానవతా దృక్పథానికి నిదర్శనం అన్నారు. ఆమే మరింతగా మాట్లాడుతూ, "దౌల్తాబాద్ మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సాయం చేరేలా చర్యలు తీసుకుంటాం. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో లబ్ధిదారులు ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యునికి, మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నదిలో పడి ఇద్దరు మృతి



**మెదక్, అక్టోబర్ 21 (ప్రజా స్వరం) :**

అంత్యక్రియలకు వెళ్ళి నది లో పడి ఇద్దరు మృతి చెందిన సంఘటన మెదక్ మండల పరిధిలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన చింతకింది అంజమ్మ సోమవారం రాత్రి చనిపోవడం జరిగిందని తెలిపారు. ఆమె అంత్యక్రియలు మంగళవారం గ్రామ శివారు ఉన్న గల మంజీరా నది ఒడ్డున జరిగాయని అన్నారు. ఆమె అంత్యక్రియల అనంతరం మంజీరా వాగులో స్నానానికి దిగిన చింతకింది శ్రీకృష్ణ (16) బాలుడు కాలు జారి వాగులో మునగడంతో కాపాడేందుకు చింతకింది బీరయ్య (38) వాగులో దిగడం జరిగిందని అన్నారు. బాలుడిని కాపాడుటకు వాగులో దిగి అతను కూడా వాగులో మునిగిపోవడంతో జరిగిందన్నారు. రెస్క్యూ టీమ్ మృతదేహాలను వెలికి తీయడం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలకం





- **జిల్లా లో 14 మంది పోలీసుల త్యాగం మరువలేనిది**
- **అమరుల కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, అక్టోబర్ 21 (ప్రజా స్వరం) :**





పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరైయారు. ఈ సందర్భంగా అమర వీరుల స్మారక స్థూపానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మారుమూల ప్రాంతాలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం వారు ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వానికి వంతెన గా పనిచేస్తున్నారని అన్నారు. మెదక్ జిల్లా 20 సంవత్సరాల క్రితం మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా ఉన్నప్పుడు, 14 మంది ధైర్యవంతులైన పోలీసులు తమ ప్రాణాలను అర్పించి, ప్రజలు భయభ్రాంతులేని జీవితం గడపడానికి మార్గం సుగమం చేశారని గుర్తుచేశారు. అదే విధంగా భారతదేశంలో మావోయిస్టులను, రౌడీ మూకలను మరియు అసాంఘిక శక్తులను అణచివేయగల శక్తి ఒక్క పోలీసులకే మాత్రమే ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ, వారు చూపించిన త్యాగ మార్గంలో మనం నడవాలని పేర్కొన్నారు. అమర వీరుల కుటుంబాలను కలుసుకుని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటుందని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ 191 మంది పేర్లను చదివి నివాళ్లుర్పించారు. అనంతరం విధి నిర్వహణ లో మరణించిన తన బ్యాచ్ కు చెందిన మరియు తనతోపాటు విధులు నిర్వహించిన సహచరులను, సిబ్బందిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్, సీఐలు మహేష్, వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, రేణుక రెడ్డి, మధు సుధన్ గౌడ్, జర్జ్, శైలందర్, రామకృష్ణ, ఎస్ఐ లు సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా ముగిసిన కబడ్డీ టోర్నీ





- **యువకుడు క్రీడల్లో రాణించినప్పడే దేశం ముందడుగు వేస్తుంది**
- **బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంబారపు నాగరాజు**

**దౌల్తాబాద్, అక్టోబర్ 21 (ప్రజాస్వరం):**

దీపావళి పండుగ సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 11 జట్లు పాల్గొన్నాయి. తుది పోటీలో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో మెదక్ జిల్లా పాపన్నపేట జట్టు విజేతగా నిలిచి, రూపాయలు.5000 నగదు బహుమతి ట్రోఫీని దౌల్తాబాద్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంభారత్ నాగరాజు మాట్లాడుతూ, "యువత క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించి దేశ అభివృద్ధికి తోడ్పడాలి. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనమని ప్రోత్సహిస్తే, గ్రామాలు గర్వపడే క్రీడాకారులు అవుతారు" అని అన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు స్థానిక యువత కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. దౌల్తాబాద్ కబడ్డీ మైదానం క్రీడాకారుల ఆత్మవిశ్వాసం, జట్టుస్ఫూర్తి, క్రమశిక్షణకు సాక్ష్యంగా మారింది. దౌల్తాబాద్ యువతకు ఇది క్రీడాస్ఫూర్తికి నిదర్శనం — భవిష్యత్తులో రాష్ట్రస్థాయి పోటీలలో దౌల్తాబాద్ పేరు మార్మోగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, వాలీబాల్ క్రీడాకారుడు మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ ,మణికంఠ ఆది మహేష్, తుమ్మల లాలు బాబు, ఆనంద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధలో భరోసా...



- **ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సాయం**

**దౌల్తాబాద్, అక్టోబర్ 21 ప్రజాస్వరం :**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మానవత్వాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చాటారు. దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సిలివేరి చంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి చికిత్స నిమిత్తం రూపాయల. 2,25,000 లొకేషన్ (ఎల్ఓసి) మంజూరు చేశారు.ఈ మొత్తాన్ని చంద్రమ్మ కుమారుడు నాగరాజుకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నాల్‌పల్లి రాములు గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బక్కి వెంకటయ్య సహకారంతో ఈ సాయం సాధ్యమైనదని రణం శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# వివాహానికి హాజరుకండి



**దౌల్తాబాద్, అక్టోబర్ 21 ప్రజా స్వరం :**
బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రాజిరెడ్డి మేనకోడలు చైతన్య రెడ్డి వివాహం హరిభూషణ్ రెడ్డితో ఈనెల 24 న ప్రజ్ఞాపూర్ లోని బింగి ఎల్లయ్య గార్డెన్ లో జరుగుతుంది. ఈ వివాహ వేడుకలకు హాజరు కావాల్సిందిగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును వారి నివాసంలో కలిసి ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం




**దౌల్తాబాద్, అక్టోబర్ 21 ప్రజాస్వరం :**
దౌల్తాబాద్ మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60,000 చెక్కును లబ్ధిదారు మద్దెల సంతోషకు అందజేయడం జరిగింది. ఈ చెక్కును మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు, దుబ్బాక నియోజకవర్గం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సాయం అందించేందుకు రఘునందన్ రావు కృషి చేస్తున్నారని వారు తెలిపారు.కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బుర్ర రాజు, బూత్ అధ్యక్షులు పెద్దిగాని చెంద్రం, రామగౌని లింగం, నరేష్, నరేందర్, సాయిరాం, చెంద్రమ్ బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి దౌల్తాబాద్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



**దౌల్తాబాద్, అక్టోబర్ 21 (ప్రజాస్వరం) :**
దీపాల పండుగగా పేరుగాంచిన దీపావళిని ఉమ్మడి దౌల్తాబాద్ మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ప్రజలు ఆనందోత్సాహాలతో నిండిపోయారు. మండలంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి శ్రీ మహాలక్ష్మీ దేవిని భక్తిపరవశంతో ప్రార్థించారు. గ్రామాలంతా దీపాల కాంతులతో కళకళలాడాయి. పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొత్త కట్టెలు, అలంకరణలతో ఇండ్లను శుభ్రం చేసి సుందరంగా ముస్తాబు చేసుకున్నారు. చీకటిని తరిమి వేయడం, వెలుగు నింపడం అనే సంకేతంగా ప్రజలు దీపాలు వెలిగించారు. ఇళ్లల్లో తీపి వంటలు, పిండివంటలు తయారు చేసుకొని బంధుమిత్రులతో పంచుకున్నారు. చిన్నారులు, యువకులు టపాకాయలు పేలుస్తూ ఆనందంగా గడిపారు. కుటుంబ సభ్యులందరూ కలిసి దీపావళిని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మండలమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది.




# యాదవుల సాంస్కృతిక ప్రతీక సదర్

**శామీర్ పేట, (ప్రజాస్వరం) :**
తుంకుంట మున్సిపల్ పరిధిలో యాదవులు సదర్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ హాజరై పాల్గొని, దున్నపోతులల విన్యాసం చూసి ఆనందపరించారు. సదర్ వేడుకలను చూడడానికి చుట్టుముట్టి ఉన్న స్థానికులు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు. అనంతరం యాదవ సోదరులు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దీపావళి పండుగను పురస్కరించుకుని సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అర్థరాత్రి వరకు పుర వీధులలో సదర్ ఉత్సవాలను నిర్వహించిన యాదవ సోదరులు, బస్తీలలో దున్నలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రదర్శించడంతో పాటు నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు.







# ఘనంగా మాస శివరాత్రి పూజలు

**శామీర్ పేట, అక్టోబర్ 21(ప్రజాస్వరం) :**
ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వహించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, అర్చన, హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.







# చెక్కుల పంపిణీ కార్యక్రమం

**దౌల్తాబాద్, అక్టోబర్ 21 (ప్రజాస్వరం) :**
దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేయనున్నట్లు స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర రావు తెలిపారు. ఈ కార్యక్రమం పోతిరెడ్డిపల్లి రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడనుంది. అక్బరపేట్, భూమపల్లి, పోతిరెడ్డిపల్లి తదితర గ్రామాల లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరై చెక్కులను స్వీకరించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు యుత గడ్డం వివేక్ వెంకట్ స్వామి (కార్మిక, శిక్షణ, ఉపాధి కల్పన మరియు గనుల శాఖా మంత్రి) హాజరుకానున్నారు. అదనంగా జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి తదితర అధికారులు పాల్గొనన్నున్నారు.





## మళ్ళీ అవకాశాలు అంగీకరిస్తున్నా

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లయితే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడిరచారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.





## రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి. రాజ్ `డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడిరది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.

## నవీన్ పోలిశెట్టి... అనగనగా ఒక రాజు


జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు ప్లెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# మడాక్ ఫిల్మ్స ధామా

- **రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ**

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక ` ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తి రేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.






## సుజీత్ దానయ్యల మధ్య విభేదాలు

- **పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్**

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య` సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిరదంటూ వార్తలొచ్చాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999